


# 6. సామెతలు

**పాఠంలోకి ప్రవేశించేముందు:**

 +  + ఏల? = ......................................

 + ఉండగానే +  + చక్కబెట్టుకోవాలి = ........................

పెద్దలు అనుభవంతో, ఆలంకారికంగా చెప్పిన మాటలే సామెతలు. విషయాన్ని తక్కువ మాటలలో చమత్కారంగా, మనస్సుకు సూటిగా తాకేలా చెబుతుంది సామెత.

సామ్యత (పోలిక) అనేది సామెతగా మారి ఉండవచ్చనేది పలువురి అభిప్రాయం. సాధారణంగా ఒక ఉదాహరణతో లేదా పోలికతో చెబితే బాగా అర్థమవుతాయి. దానికి తోడు లయ లేదా ప్రాస జోడైతే ఎల్లప్పుడు మనస్సులో నిలిచిపోతాయి. ఆయా సందర్భాలలో చటుక్కున గుర్తుకు వచ్చి త్రోవకు మళ్ళిస్తాయి.

అన్ని విషయాలు బయటకు చెబితే అపాయం అని చెప్పడానికి రామాయణంలోని ఉదాహరణతో...

**‘ఇంటిగుట్టు లంకకు చేటు’**– అనే సామెత చెబుతారు. అంటే రావణాసురుని నాభిలో అమృతభాండం ఉన్నదనే రహస్యం వెల్లడి అయిన కారణంగా రావణుడు సంహరింపబడటం జరిగింది. లంకకు కీడు వాటిల్లింది.

అలాగే ముంజేతి కంకణానికి అద్దమేల? అంటే కంటికెదురుగా కనిపించే వాటికి నిదర్శనాలెందుకు అని అర్థం. ఇదే సామెతను ఇదే అర్థంలో మరాఠీ భాషలో हातच्या कंकणाला आरसा कशाला (హతాచా కాంకణాలా ఆర్‌శా కశాలా?) అంటారు.

అట్టిదే ‘కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు’

- खोदा पहाड निकला चूहा
- डोंगर पोखरून उंदीर काढणे

ఎంతో శ్రమపడ్డాక చాలా చిన్న ఫలితమో అసలేమీ దక్కక పోవటమో జరగటాన్ని ఈ సామెతతో సూచిస్తారు.

‘బొడ్లో డబ్బులు బొడ్డులో ఉండాలి

పిల్లవాడు దుడ్డులా ఉండాలి’.

అంటే బొడ్డు దగ్గర చీరలో దోపుకున్న డబ్బు ఖర్చవ్వ కూడదు, కానీ పిల్లవాడు మాత్రం పుష్టిగా ఉండాలి. శ్రమ లేదా ధనం వ్యయం కాకుండా అన్నీ జరగాలనే అర్థంలో దీనిని ఉపయోగిస్తారు. ఇదే అర్థంలో ఆంగ్లంలో ‘‘Want the cake and eat it too’’ అనే సామెత ఉంది.

కుటుంబం, సంఘం, సంస్కృతి, వాణిజ్యం, వృత్తులు, హాస్యం ఇలా అనేక విషయాలకు సంబంధించిన సామెతలు భాషలన్నింటిలో ఉంటాయి. కథాసరిత్సాగరం, పంచతంత్ర కథలు మొదలగు కథల ఆధారంగా అనేక సామెతలు పుట్టాయి. ఉదా: ‘మంచి చేసిన ముంగిసకి మరణం వచ్చినట్లు’’ దీనికి సంబంధించి కింది కథను చదువుదాం. పూర్వం ఒక గ్రామంలో దేవశర్మ దంపతులు నివసించే వారు. ఒకరోజు దేవశర్మ బిడ్డను ఉయ్యాలలో పడుకోబెట్టి నీళ్ళకు వెళ్ళింది. ఆ సమయంలో ఒక పాము ఉయ్యాల దగ్గరకు వచ్చి పడగెత్తింది. అది చూచిన దేవశర్మ పెంపుడు ముంగిస బిడ్డను కాపాడటానికై పాముతో పోరాడింది. దేవశర్మ భార్య నీటిబిందెతో గుమ్మంలోకి రాగానే ముంగిస ఎదురైంది. ముంగిస మూతికి అంటిన రక్తంచూచి ముంగిస, బిడ్డకు హాని చేసిందని తలంచింది. భయంతో, కోపంతో

బరువైన నీటి బిందెను ముంగిసపైకి విసరింది. తరువాత లోపలికి వెళ్ళి చూచి నిజాన్ని తెలుసుకొని బాధపడింది. ఎంతో లోకానుభవం రంగరించి మన పూర్వీకులు చెప్పినవే ఈ సామెతలు. ఇవి తరతరాలుగా దైనందిన జీవనంలో పూలదండలో దారంలా సమ్మిళితమై ఒదిగి వున్నాయి. ఇవి భాషకు వన్నెను, అలంకారాన్ని చేకూరుస్తాయనడంలో సందేహం లేదు.

## I. వినండి–సంభాషించండి.

1. సామెతలను గూర్చి ఎప్పుడైనా విన్నావా?
2. సామెతల వలన లాభమేమి?
3. సామెతలు ఏయే భాషలలో గలవు?
4. మీకు తెలిసిన కొన్ని సామెతలను చెప్పండి.

## II. చదవండి–ఆలోచించండి–రాయండి.

### అ. పదజాలం పెంపొందించుకుందాం.

చమత్కారం = అబ్బురపాటు; రంగరించుట = ద్రవముచేర్చి వ్రేలితో మెదపుట; సమ్మిళితము = కలిసిపోవు; దైనందిన జీవనం = నిత్య జీవితం.

### ఆ. చర్చించండి–రాయండి.

1. సామెత – నిర్వచనం
2. సామెతను గూర్చి పెద్దల అభిప్రాయం.
3. 'ముంజేతి కంకణానికి అద్దమేల' – అనుసామెతకు అర్థం.
4. 'కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు' – అను సామెతను మరాఠీ భాషలో ఇలా అంటారు.
5. 'బొడ్లో డబ్బులు బొడ్లో ఉండాలి' – అను సామెత అర్థమును వివరించండి.
6. సామెతలు ఒదిగి ఉన్నవిధం.

## III. కృత్యం:

**పాఠ్యభాగంలోని కింది పరిచ్ఛేదాన్ని చదివి, సూచనానుసారం కృత్యాలు చేయండి.**

### అ. కింది వాక్యాలను సరైన క్రమంలో అమర్చి రాయండి.




1. సామ్యత అనేదే సామెతగా మారి ఉండవచ్చనేది పలువురి అభిప్రాయం.
2. లంకకు కీడు వాటిల్లింది.
3. 'ఇంటిగుట్టు లంకకు చేటు'
4. పెద్దలు అనుభవంతో అలంకారికంగా చెప్పిన మాటలే సామెతలు.

______________________________

______________________________

______________________________

______________________________

పుట సంఖ్య 50....లో "పెద్దలు అనుభవంతో.................. లంకకు కీడు వాటిల్లింది" వరకు.

ఆ. కింది పదాలను వాటి సమానార్థములతో జతపరచండి.

| 'క' వర్గము | | 'చ' వర్గము |
|---|---|---|
| 1. నాభి | ( ) | (అ) వెంటనే |
| 2. చటుక్కున | ( ) | (ఆ) రహస్యము |
| 3. త్రోవ | ( ) | (ఇ) బొడ్డు |
| 4. గుట్టు | ( ) | (ఈ) దారి |

ఇ. స్వీయస్పందన:

సామెతల ప్రాముఖ్యతను గూర్చి నీ అభిప్రాయాన్ని 6-8 వాక్యాల్లో తెలియజేయి.

## IV. భాషావగాహన:

కింది వాక్యాల్లోని వాక్యాంగములను గుర్తించి రాయండి.

1. రాముడు రావణుని సంహరించాడు.
2. పెద్దలు సామెతలను అనుభవంతో చెప్పారు.
3. సామెతలు భాషకు వన్నెను చేకూరుస్తాయి.

## V. సృజనాత్మకత:

1. సామెతల పుట్టుపూర్వోత్తరాలను గూర్చి అంతర్జాలం సహాయంతో తెలుసుకోండి.
2. సామెతలు లేదా అర్థాలతో కింది పట్టికను పూరించండి.

| తెలుగు | మరాఠీ | ఇంగ్లీషు |
|---|---|---|
| మొక్కైవంగనిది మ్రానై వంగునా | | |
| | अति घाई संकटात जाई/नेई | Haste makes Waste |
| ఉన్న మాటంటే ఉలుకెక్కువ | | |
| | घरोघरी मातीच्या चुली | |
| | खाण तशी माती | |
| ఓడ ఎక్కేదాక ఓడమల్లయ్య ఓడ దిగినాక బోడిమల్లయ్య | कामा पुरता मामा | |

## భాషా కౌశల్యాలు (మౌఖికం) - చర్చ

- విద్యార్థులచే రెండు గ్రూపులుగా గాని, వ్యక్తిగతంగా గాని ఈ కృత్యం చేయించవలెను.
- గ్రూపుగా చేస్తే వారిలో ఒకరిని నాయకుడిగా ఎన్నుకోమనాలి.
- స్వల్ప కాలవ్యవధి ఇవ్వాలి.
- ఒకే విషయాన్ని ఇచ్చి వేర్వేరుగా చర్చించుకోవాలి.
- నాయకుడు వచ్చి తమ గ్రూపు వారి అభిప్రాయాలు చెప్పాలి.
- వ్యక్తిగతంగా అయితే ఎవరి అభిప్రాయాలు వారు చెప్పాలి.

చర్చించవలసిన అంశం.

**నీకు నచ్చిన వ్యక్తి.... ఎందుకు?**

ప్రాజెక్టు పని: వివిధ రకాల సామెతలను వివిధ భాషల్లో అంతర్జాలం సహాయంతో సేకరించి, ఒక ఆల్బమ్ తయారు చేయండి.

**అభ్యాసం:**

ఆరోగ్య తనిఖీ కొరకు పాఠశాలకు వచ్చిన వైద్యుడు మరియు విద్యార్థి మధ్య జరిగిన సంభాషణ కింది అంశాల ఆధారంగా రాయండి..

విద్యార్థి : నమస్కారం డాక్టరు గారు.

వైద్యుడు : నమస్కారం రా, బాబూ! నీ పేరేమిటి?

విద్యార్థి : నా పేరు వినోద్, డాక్టర్

వైద్యుడు : నీకు ఆరోగ్య పరంగా ఏమైనా సమస్య ఉన్నదా?

వినోద్ : నాకు బోర్డు మీద రాసిన అక్షరాలు సరిగ్గా కనిపించడం లేదు డాక్టర్.

వైద్యుడు : ______________________________

వినోద్ : ______________________________

## భాష–సౌందర్యం.

**కింది సామెతలను పూరించండి.**



_______ చేసే వాడికి ఆరునెలలు


_______ వాడికి అర నిమిషం

_______ పోయి మద్దెలతో మొరపెట్టుకున్నట్లు



_______ ని చూచి

నక్క _______ పెట్టుకున్నట్లు





తాను దూర సందులేదు మెడకొక _______